బస్సులో తనిఖీ చేస్తున్న పోలీస్ అధికారులు

- చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచిన పోలీసులు
- జిల్లావ్యాప్తంగా 15 చెక్‌పోస్టులు ఏర్పాటు
- కర్ణాటక సరిహద్దులో 7, సరిహద్దు జిల్లాల వద్ద 8 చెక్‌పోస్టుల ఏర్పాటు
- 24 గంటలపాటు నిరంతర గస్తీ
- జిల్లాలోని బెల్టు షాపులపైనా దాడులు
- మూడు రోజుల్లో 20.30 లక్షల నగదు స్వాధీనం
- 183 లీటర్ల మద్యం స్వాధీనం, అక్రమ మద్యం తరలిస్తున్న 14 మందిపై కేసు

ముమ్మర తనిఖీలు

వికారాబాద్ జిల్లాలో విస్తృతంగా నాకాబంధీ

వికారాబాద్, అక్టోబర్ 12, (నమస్తే తెలంగాణ): ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో జిల్లా అంతటా తనిఖీలను అధికారులు ముమ్మరం చేశారు. కర్ణాటక రాష్ట్రం సరిహద్దుతోపాటు జిల్లాకు ఆనుకొని ఉన్న ఇతర జిల్లాల సరిహద్దుల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ డబ్బు, మద్యం ఇరత్రాలను తరలించే వారిపై గట్టి నిఘా పెంచారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ముఖ్యంగా డబ్బు, మద్యం భారీగా తరలించే అవకాశాలున్న దృష్ట్యా జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు జిల్లా అంతటా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా ఏర్పాట్లు చేశారు.

ఆయా కూడళ్లతో..

వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీలు, మండలాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద విస్తృతంగా వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్న వారిపై నేరుగా సామాన్య ప్రజానీకం కూడా ఫిర్యాదు చేసే విధంగా సీ-విజిల్ యాప్, 1950 టోల్‌ఫ్రీ నంబర్‌ను ఎన్నికల సంఘం అందుబాటులోకి తీసుకువచ్చింది. మరోవైపు గ్రామాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్టు షాపులపై పోలీసులు దాడులు ముమ్మరం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా బెల్టు షాపులను నిర్వహించకుండా జిల్లా పోలీసు, ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు.

మూడు రోజుల్లో 20.30 లక్షల నగదు స్వాధీనం..

ఎన్నికల అధికారులు నియమించిన ఫ్లయింగ్ స్క్వాడ్లతోపాటు పోలీసులు నిత్యం తనిఖీలు చేస్తున్నారు. మూడు రోజులుగా ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో విస్తృతంగా వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఎన్నికల నిబంధనల ప్రకారం రూ.50 వేల మించి నగదును తరలించినట్లయితే సంబంధిత డబ్బుకు సంబంధించి సరైన ఆధారాలు, ప్రూవీ కరణ పత్రాలను అధికారులకు చూపించాల్సి ఉంటుంది. ఎలాంటి ఆధారాలు లేకపోయినట్లయితే సంబంధిత నగదును జిల్లా ఎన్నికల అధికారులకు అప్పజెప్తారు. రూ.10 లక్షలకు మించి నగదు పట్టుబడినట్లయితే సంబంధిత నగదును ఐటీ శాఖకు జిల్లా ఎన్నికల అధికారులు అప్పజెప్పడం జరుగుతుంది. మూడు రోజుల్లో నిర్వహించిన తనిఖీల్లో రూ.20.30 లక్షల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో రూ.9.50 లక్షలు, మొమిన్‌పేట పీఎస్ పరిధిలో రూ.5 లక్షలు, బొంరాస్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుంకిమెట్లలో రూ.2 లక్షల నగదును వాహనాల తనిఖీల్లో భాగంగా స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా బెల్టు షాపులపై దాడులు చేయడంతోపాటు వాహనాల్లో తనిఖీల్లో మద్యం తరలిస్తుండగా పట్టుబడిన 14 మందిపై కేసులు నమోదు చేసి 183 లీటర్ల మద్యాన్ని ఇప్పటివరకు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 293 మంది రౌడీషీటర్లుండగా ఇప్పటివరకు 241 మందిని బైండోవర్ చేశారు. జిల్లాలో 240 లైసెన్సెడ్ గన్లు ఉండగా, ఇప్పటికే 170 మంది డిపాజిట్ చేయడం జరిగింది.

సరిహద్దుల వద్ద 15 చెక్‌పోస్టులు..

జిల్లాలో 15 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. పోలీసు, రెవెన్యూ అధికారులతో చెక్‌పోస్టుల్లో బందోబస్తు నిర్వహిస్తున్నారు. అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో 7, అంతర్ జిల్లా సరిహద్దుల వద్ద 8 చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చంద్రకల్ వద్ద, కొడంగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కస్తూరుపల్లి, బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మైల్వార్, ఇందర్‌చెడ్, నవాంగి, కరన్‌కోట్ పీఎస్ పరిధిలో కొత్లాపూర్, బంట్వారం పోలీస్‌స్టేషన్ పరిధిలో బొమనారం వద్ద అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అదేవిధంగా అంతర్‌జిల్లా సరిహద్దుల వద్ద నవాబుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైతాప్‌ఖాన్‌గూడ, మోమిన్ పేట్ పీఎస్ పరిధిలోని మేకవనంపల్లి, మర్పల్లి పీఎస్ పరిధిలో కొంశెట్టిపల్లి, చన్గోముల్ పీఎస్ పరిధిలోని అంగడ్‌చిట్టంపల్లి ఎక్స్‌రోడ్, పరిగి పీఎస్ పరిధిలో రాఘవాపూర్, కొడంగల్ పీఎస్ పరిధిలోని హస్నాబాద్, దుద్యాల అలేడ్, దౌల్తాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దేవరఫస్లబాద్ వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ పాఠశాలలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

రహదారుల్లో విద్యుత్‌కాంతులు

షాద్‌నగర్‌కు ఎల్ ఈడీ శోభ

పాత జాతీయ రహదారి మధ్య వెలుగుతున్న బటర్ ఫ్లై లైట్స్

సాఫీగా ప్రయాణం సాగిస్తున్న వాహనదారులు

హర్షం వ్యక్తం చేస్తున్న వాహనదారులు, స్థానికులు

షాద్‌నగర్‌టౌన్, అక్టోబర్12: గతంలో ప్రధాన దారుల్లో సరైన విద్యుత్ దీపాలు ఉండేవికావు. దీంతో వాహనదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాత్రి సమయాల్లో ముందు వెళ్లే వాహనాలు కనబడక తరచూ ప్రమాదాలు సైతం చోటు చేసుకున్నాయి. తెలంగాణ సర్కార్ పట్టణాల అభివృద్ధికి, సుందరీకరణకు శ్రీకారం చుట్టింది. పట్టణాల ప్రధాన దారుల్లో ఎల్‌ఈడీ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నది. దీంతో పట్టణం ప్రధాన దారుల్లో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ విద్యుత్ దీపాల వెలుగుల్లో వాహనదారులు తమ ప్రయాణాన్ని సాఫీగా సాగిస్తూ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ చొరవతో షాద్‌నగర్ పట్టణంలోని పాతజాతీయ రహదారి మధ్యలో నూతనంగా బటర్‌ఫ్లై లైట్స్‌ను ఏర్పాటు చేశారు.

కోటి రూపాయాలతో ఎల్ ఈడీ బల్బులు

షాద్‌నగర్ పాతజాతీయ రహదారి మధ్యలో నూతనంగా బటర్‌ఫ్లై లైట్స్‌ను ఏర్పాటు చేశారు. దీంతో మున్సిపాలిటీలో సరికొత్త శోభను సంతరించుకున్నది. గతంలోనే పట్టణంలోని రైల్వే స్టేషన్ నుంచి పట్టణ ముఖ్యకూడలి, పరిగిరోడ్డులో ఎల్‌ఈడీ విద్యుత్ దీపాలతో పాటు ముఖ్య కూడలిలో హైమాస్ట్ లైట్లను సైతం ఏర్పాటు చేశారు. రాత్రి సమయాల్లో ఎల్‌ఈడీ విద్యుత్ దీపాల వెలుగులో వాహనదారులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణాలను సాఫీగా సాగిస్తున్నారు. పాతజాతీయ రహదారి మధ్య టీఎఫ్ఐడీసీ నిధులు సుమారు కోటి రూపాయాలతో ఏర్పాటు చేసిన బటర్‌ఫ్లై లైట్స్‌ను ఇటివలే మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ ప్రారంభించారు.

పాతజాతీయ రహదారి మధ్యలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ బల్బులు

సరికొత్త శోభ

ఇప్పటికే అభివృద్ధి పనులతో షాద్‌నగర్ పట్టణం సుందరంగా మారింది. దీనికి తోడు ఎల్‌ఈడీ విద్యుత్ దీపాలతో పట్టణం సరికొత్త శోభను సంతరించుకున్నది. రాత్రి సమయాల్లో విద్యుత్ దీపాలతో పట్టణం కళకళలాడడం సంతోషంగా ఉంది. రాత్రి సమయాల్లో విద్యుత్ దీపాల నడుమ ప్రయాణాన్ని సాఫీగా సాగిస్తున్నా.

-మహేందర్, వాహనదారుడు, షాద్‌నగర్

ప్రమాదాలు తగ్గుతాయి

పాతజాతీయ రహదారి మధ్య నూతనంగా ఎల్‌ఈడీ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి. గతంలో రాత్రి సమయాల్లో ఈ రోడ్డుపై వాహనాలను నడిపేందుకు భయంగా ఉండేది. విద్యుత్ కాంతుల మధ్య వాహనదారులు ప్రమాదాలు చోటు చేసుకోకుండా రాకపోకలు సాగిస్తున్నారు.

-కృష్ణ, వాహనదారుడు, షాద్‌నగర్



పూల సంబురం

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలకు శుక్రవారం నుంచి దసరా సెలవులు ప్రారంభం కానుండడంతో ఒకరోజు ముందుగానే బతుకమ్మ వేడుకలు చేశారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు తీరొక్కపూలతో అందంగా బతుకమ్మలను తయారు చేశారు. బతుకమ్మలకు పూజలు చేసి వాటి చుట్టూ పాటలు పాడుతూ కోలాటం ఆడి సందడి చేశారు. అనంతరం చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

- న్యూస్‌నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ, అక్టోబర్ 12

ఆమనగల్లు పట్టణంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయినులు, విద్యార్థులు

ఆమనగల్లులో బతుకమ్మతో చిన్నారి

అల్లరి

ALLARI

చెప్పుకోండి

1. 'భువన విజయం' ఎవరి ఆస్థానం?
2. సౌరవ్యవస్థలో ఆస్టరాయిడ్లు ఏయే గ్రహాల మధ్య ఉన్నాయి?
3. ఇత్తడి.. ఏయే లోహాల సమ్మేళనం?

ఖాళీంపండి

_at _lbow

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.

పదప్రహేళి

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Everybody

Ex : Body

నోట్లో మాట

కళ్లకు రెప్పలు ఉన్నట్టే.. పనికి విశ్రాంతి ఉండాలి.

• రవీంద్రనాథ్ ఠాగూర్

చిన్నచూపు

కథ

ధర్మారం గ్రామంలో ఈశ్వరప్ప అనే పెద్ద రైతు ఉండేవాడు. తన భూమిలో మంచి దిగుబడిని ఇచ్చే పంటను పండించేవాడు. గ్రామంలో తెలివైన రైతుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. దాంతో అతనిలో గర్వం పెరిగిపోయింది. తనకంటే ఎక్కువ దిగుబడి సాధించడం ఎవరితరమూ కాదని ప్రగల్భాలు పలికేవాడు. మిగతా రైతులను చిన్నచూపు చూసేవాడు. అంతేకాదు, తోటి రైతులు ఎవరైనా సహాయం కోసం తన దగ్గరికి వస్తే.. వారిని సూటిపోటి మాటలతో బాధించేవాడు. అంతేకాకుండా చెరువు నుంచి వచ్చే నీటిని ఇతరుల పొలాల్లోకి వెళ్లకుండా చేసేవాడు. ఇలా ఉండగా.. ఈశ్వరప్ప ఒకరోజు అర్ధరాత్రి తన పొలం దగ్గర కాపలా ఉన్నాడు. ఆ సమయంలో అతణ్ని ఓ తాచుపాము కాటేసింది. కాసేపట్లోనే నోటి నుంచి నురుగులు కక్కుకుంటూ కిందపడి పోయాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన పక్కపొలం రైతు జరిగినదంతా గమనించాడు. కేకవేసి ఇంకొంతమంది రైతులను పిలిచాడు. అంతా కలిసి హుటాహుటిన ఈశ్వరప్పను దగ్గర్లోని దవాఖానకు తీసుకెళ్లారు. వైద్యులు చికిత్స అందించారు. సరైన సమయంలో తీసుకొచ్చారనీ, ప్రాణాపాయం ఏమీ లేదని చెప్పారు. స్పృహలోకి వచ్చిన ఈశ్వరప్ప.. తనను కాపాడిన రైతులకు కృతజ్ఞతలు చెప్పాడు. ''మీరు చిన్నరైతులని మిమ్మల్ని ఈసడించుకున్నాను. అవేవీ మనసులో పెట్టుకోకుండా నాకు ప్రాణభిక్ష పెట్టారు. ఈ మేలు ఎప్పటికీ మరువలేను!'' అంటూ వారికి చేతులెత్తి నమస్కరించాడు. అప్పటి నుంచి ఈశ్వరప్ప ఊరివాళ్లందరితో కలిసి మెలిసి ఉండసాగాడు. వ్యవసాయంలో రైతులకు తగిన సలహాలు ఇవ్వసాగాడు.

నీతి: ఎంత గొప్పవారు అయినా.. గర్వం పనికిరాదు.

• యాదవరం చంద్రకాంత్ గౌడ్



ఆడుచేయండి

కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి



జవాబులు

1. క్రీస్తుపూర్వం-క్రీస్తుశకం,
2. అంగారకుడు- బృహస్పతి,
3. రాగి, జింక,
పదప్రహేళి : EAT, ELBOW

పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా: zindagi@ntnews.com

ఓపెన్ ఫ్రేమ్

వి.కిరణ్ శ్రీనివాస్, జర్నలిస్ట్

ఓంగ్ ట్విన్స్‌ర్స్

Cooks cook cupcakes quickly.

రైమ్ టైమ్

Hot cross buns!
Hot cross buns!
One a penny,
two a penny.
Hot cross buns!
If you have no
daughters,
Give them to
your sons!
One a penny,
two a penny.
Hot cross buns!